సాక్షి e-paper

Print Email Clip Article Image View

Rate This Article

# మనీ ఆర్డర్... మరి

ఎక్కడో చదువుకునే పిల్లలు... ఉద్యోగం కోసం పిల్లల్ని దూరంగా పంపి సొంత ఊళ్లో కాలం వెళ్లదీసే తల్లి దండ్రులు. వీళ్లందరి కళ్లలో సంతోషాన్నిచ్చే నేస్తం 'మనీ ఆర్డర్'. ఈ మనీ ఆర్డర్‌ను ఆధారం చేసుకుని పుట్టిన కథలు, సినిమాలకు లెక్కేలేదు. మనీ ఆర్డర్ రాక మారిపోయిన జీవితాలకూ అంతులేదు. అలాంటి మనీ ఆర్డర్... టెక్నాలజీ విప్లవానికి బలిపశువై పోయింది. రెండు నిమిషాల్లో ఆన్‌లైన్లోనే డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం... బ్యాంకు ఖాతా లేక పోయినా చేతిలో ఫోనుంటే ఒకరి డబ్బు మరొకరికి బదలాయించే వెసులుబాటు... బ్యాంకుకెళ్లి నేరుగా ఎవరి ఖాతాలోనైనా డిపాజిట్ చేసే సౌకర్యం... ఇవన్నీ కలిసి మనీ ఆర్డర్‌ను మట్టికరిపించేశాయి. అందుకే... ఇక దీని అవసరం లేదని భావించిన పోస్టల్ విభాగం... చడీచప్పుడూ లేకుండా దీనికి తెరదించేసింది. అంటే... మొన్నటికి మొన్న ఆగిపోయిన టెలిగ్రామ్ సరసన మరో తపాలా నేస్తం చేరిపోయింది. ఎలక్ట్రానిక్ మనీ ఆర్డర్లే (ఈఎంవో), ఇన్‌స్టంట్ మనీ ఆర్డర్ల (ఐఎంవో) లావాదేవీలే ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో సంప్రదాయ ఎంవో సర్వీసులను నిలిపివేశామన్నది ఇండియా పోస్ట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఫైనాన్స్) శిఖా మాథుర్ కుమార్ మాట.

## టెలిగ్రామ్ బాటలోనే ఎంఓ సేవలకు స్వస్తి

### సైలెంట్‌గా నిలిపేసిన తపాలా శాఖ >> ఎలక్ట్రానిక్ వైపు మొగ్గు చూపుతుండటమే కారణ



**శతాబ్దం పైగా చరిత్ర..**

మనీ ఆర్డర్‌ది 135 ఏళ్ల చరిత్ర. తపాలా శాఖ సమాచారం ప్రకారం 1880లో మనీ ఆర్డర్ వ్యవస్థను ట్రెజరీ విభాగం నుంచి పోస్ట్స్ అండ్ టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్‌కు బదలాయించారు. అప్పట్లో అలహాబాద్‌లో పోస్ట్‌మాస్టర్ జనరల్‌గా పనిచేసిన రాయ్ సాలిగ్రామ్ బహదూర్ హయాంలో ఇది జరిగింది. ఆ హోదాలో నియమితులైన తొలి భారతీయుడు ఆయనే. అప్పట్లో కేవలం 283 లావాదేవీలకు పరిమితం అయిన మనీ ఆర్డర్లు 1980లో వందేళ్లు పూర్తి చేసుకునే నాటికి 10.8 కోట్లకు చేరాయి. ఎలక్ట్రానిక్ మనీ ఆర్డర్, ఇన్‌స్టంట్ మనీ ఆర్డర్‌లను ప్రవేశపెట్టాక 9.5 కోట్లకు తగ్గాయి. ఇప్పుడు మరింతగా పడిపోయాయి.

**ఆనాటి జ్ఞాపకాలు..**

మనీ ఆర్డర్లను పోస్టల్ శాఖ నిలిపేయటంతో వాటితో అనుబంధంపై కొందరు సీనియర్ సిటిజన్లు స్పందిస్తూ... శ్రీకాకుళం జిల్లాలోని చిన్న గ్రామం మాది. అక్కడుండే మా కుటుంబానికి డబ్బు పంపాలంటే అప్పట్లో మనీ ఆర్డర్ తప్ప గత్యంతరం లేదు. ఇంట్లో వాళ్లంతా మనీ ఆర్డర్ కోసం ఎదురు చూస్తారన్న సంగతి తెలిసి నేను ప్రతినెలా ఎన్ని పనులు[...] తేదీకల్లా ఎంఓ చేసేసేవాణ్ణి... [...] గుర్తు చేసుకున్నారు ప్రస్తుత[...] టైలో సెటిల్ అయిన [...] రావు. 'చాలా మందికి [...] బ్యాంకు ఖాతాలు[...] యి. మొబైల్ ఫోన్ల[...] శాయి. అంతా కొత్త[...] లజీమయం అయి[...] ది. అలాంటప్పుడు [...] పద్ధతులకు కాలం [...] తప్పదు కదా' అన్నార[...] బ్యాంకరుగా పనిచే[...] యిన సత్యనారాయణ [...] ఇలాగే పాత స్మృతులు గుర్తు [...] న్నారు. ''అప్పట్లో మనీఆర్డర్లు తీ[...] పోస్ట్‌మాన్‌కి ఎంతో గౌరవం ఉండేది. కుటుంబాని[...] నెలా పంపడంతో పాటు చుట్టాలు పక్కాలు, బంధువుల[...] శుభకార్యాలేమైనా జరిగితే రూ.11, రూ.21, రూ.51. [...] ఎంతో కొంత మొత్తాన్ని శుభాకాంక్షలతో పంపించే[...] అంటూ వివరించారు. 'నేను మా అమ్మానాన్నలకు పంపించేవాణ్ని. ఇప్పుడు మా అబ్బాయి సింపుల్‌గా ఫోన్‌తో క్షణాల్లో పంపించేస్తున్నాడు' అంటూ ప్రస్తుతం మార్పును తెలియజేశారాయన.